RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 473 | 18 సెప్టెంబర్ శుక్రవారం 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ఆర్థిక వృద్ధిలో రికార్డ్.. సెమీకండక్టర్ రంగంలో దూకుడు.. భారత్‌పై ప్రపంచానికి

# విశ్వాసం పెరుగుతోంది

## : ప్రధాని మోదీ



ప్రపంచవ్యాప్తంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోందని, దేశంపై అంతర్జాతీయ విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్, ఫిన్‌టెక్, లాజిస్టిక్స్ వంటి కీలక రంగాల్లో చోటుచేసుకుంటున్న అభివృద్ధి దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గురువారం సెమీకాన్ ఇండియా 2026 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ప్రపంచం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, ఇటీవలి త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. ఇది మన ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతను చూపుతోంది. గడిచిన 15 రోజుల్లో జరిగిన పరిణామాలే దీనికి ఉదాహరణ" అని తెలిపారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఏజెంటిక్ ఏఐ, టోకెనైజేషన్, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపై చర్చ జరిగిందని, అలాగే దేశవ్యాప్తంగా దాదాపు 3,000 కిలోమీటర్ల డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. ఈ కారిడార్లు దేశంలో సరుకు రవాణాను వేగవంతం చేసి, లాజిస్టిక్స్ రంగాన్ని మెరుగుపరచడమే కాకుండా తయారీ రంగానికి కొత్త ఊపు ఇస్తాయని వివరించారు. సెమీకండక్టర్ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. "భారత చిప్ పరిశ్రమ వేగంగా పుంజుకుంటోంది. త్వరలోనే 'భారత్ చిప్స్ ప్రపంచానికి వెళ్తాయి' అన్నది వాస్తవరూపం దాల్చనుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవలే ఒక ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ భారత్‌కు సావరిన్ రేటింగ్ అప్‌గ్రేడ్ ఇవ్వడం కూడా భారత ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన బ్రిక్స్ సదస్సులో ఏకాభిప్రాయంతో న్యూఢిల్లీ డిక్లరేషన్‌ను ఆమోదించడం కూడా అంతర్జాతీయంగా మన దేశానికి ఉన్న ఆమోదాన్ని స్పష్టం చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 'సెమీకాన్ 2.0' కార్యక్రమం ద్వారా దేశంలో సెమీకండక్టర్ల పర్యావరణ వ్యవస్థను ఆరు కీలక స్తంభాలపై నిర్మిస్తున్నామని తెలిపారు. చిప్ డిజైన్, యంత్రాలు-ముడి పదార్థాలు, ఫ్యాబ్‌లు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, నైపుణ్యాభివృద్ధి ఇందులో భాగమని వివరించారు. సెమీకండక్టర్ కార్యక్రమంలో భాగంగా తొలి దశలో 105కు పైగా స్టార్టప్‌లు పాల్గొన్నాయని, వాటిలో 20 స్టార్టప్‌లు వెంచర్ క్యాపిటల్ ఫండింగ్ ద్వారా రూ.800 కోట్ల నిధులను సమీకరించాయని మంత్రి వెల్లడించారు. సెమీకాన్ 2.0 కింద కనీసం 200 చిప్-డిజైన్ స్టార్టప్‌లు, కంపెనీలకు మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పదేళ్లలో 85,000 మంది డిజైన్ ఇంజనీర్లను తయారు చేయాలని లక్ష్యం పెట్టుకోగా, కేవలం నాలుగేళ్లలోనే 70,000 మందికి శిక్షణ పూర్తి చేశామని ఆయన సగర్వంగా ప్రకటించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 400కు పైగా యూనివర్సిటీలకు ఎలక్ట్రానిక్ డిజైన్ ఆటోమేషన్ (ఈడీఏ) టూల్స్ అందుబాటులో ఉన్నాయని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

## 933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తాం..

# రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్

మాజీ సీఎం కేసీఆర్ ఆస్తులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఇన్నాళ్లు ప్రచారం చేసి.. అసెంబ్లీలో మాత్రం 67 ఎకరాలు ఉన్నట్లు సీఎం చెప్పారని కేటీఆర్ అన్నారు. తప్పుడు ప్రచారం చేసినందుకు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



కేసీఆర్‌కు 933 ఎకరాల భూమి ఉందని ప్రభుత్వం నిరూపిస్తే ఆ భూములను రాసిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై పుట్టుపూర్వోత్తరాలతో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారని, తమ తాతకు వందల ఎకరాల భూమి ఉండేదని కేటీఆర్ చెప్పారు. ఇప్పుడు 67 ఎకరాలు ఉండటం తప్పా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రేవంత్‌రెడ్డి ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించుకున్నానని చెబుతున్నా.. రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ లాంటి ఇల్లు, ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆయన తమ్ముళ్లు ఏరోస్పేస్ కంపెనీలు ఎలా ఏర్పాటు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం అయ్యాక ఆయన చిన్నాన్న ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో వివరించాలని కోరారు. రేవంత్‌రెడ్డి తమ పార్టీ నేతలపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రతి పథకంలోనూ స్కామ్ ఉంటోందని ఆరోపించారు.

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు

### : రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## కేసీఆర్ కుటుంబ భూములపై విచారణ జరపాలి

### : మహేశ్ గౌడ్




మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ ఆస్తులపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబానికి అంతటి భారీ స్థాయిలో భూములు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చేందుకు సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన భూముల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే బహిర్గతం చేశారని మహేశ్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2009లో కేసీఆర్‌కు ఎలాంటి భూమి లేదని, 2014 నాటికి 35 ఎకరాలు ఉండగా, 2018 నాటికి ఆ విస్తీర్ణం మరింత పెరిగిందని తెలిపారు. 2023 నాటికి కేసీఆర్ పేరిట 53 ఎకరాలు ఉండగా, కేటీఆర్ మరో 67 ఎకరాలు కొనుగోలు చేశారని వివరించారు. మొత్తంగా 2023 నాటికే ఆ కుటుంబం పేరిట 123 ఎకరాలు భూమి ఉందని పేర్కొన్నారు. అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులకు, వాస్తవాలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. భూములకు సంబంధించిన "22ఏ" వివాదంపై కూడా ప్రస్తుతం విచారణ జరుగుతోందని వెల్లడించారు. ఇదే క్రమంలో బీఆర్ఎస్ నేతల తీరుపై ఆయన నిప్పులు చెరిగారు. స్పీకర్ తల్లిని ఉద్దేశించి వారు వాడిన అనుచిత భాషను, పోలీసుల పట్ల వారి ప్రవర్తనను తీవ్రంగా తప్పుపట్టారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారన్న ఆరోపణలను ఆయన ఖండించారు. వీడియోలను పరిశీలిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉద్దేశపూర్వకంగా దూకుడుగా వ్యవహరించినట్లు స్పష్టమవుతోందన్నారు.

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం

# రంగు పులిమే ప్రయత్నం జరుగుతోంది: కవిత

తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచక శక్తులను గద్దె దించుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమన్నారు. అయితే ఈ చారిత్రక రోజును కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ విలీనానికి స్టేట్ కాంగ్రెస్ పోరాటమే కారణమని సీఎం చెబుతున్నారని, అది వాస్తవం కాదని కవిత అన్నారు. సంస్థానాల్లో పోరాటం చేయడం తమ విధానం కాదని అప్పట్లో మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిజాం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 10 లక్షల ఎకరాల భూమిని భారత యూనియన్‌లో విలీనం తర్వాత కాంగ్రెస్ తిరిగి జమీందార్లకు అప్పగించిందని ఆరోపించారు. బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు. ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా ఆనాటి చరిత్రకు మతం రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆ పోరాటం జరిగిన సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని అన్నారు. జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా మతాలకు అతీతంగా ప్రజలే స్వచ్ఛందంగా పోరాటం చేశారని కవిత తెలిపారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి వారు సైకిళ్లపై తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు. కాళోజీ, దాశరథి, షోయాబుల్లాఖాన్, మగ్దూం మొయినుద్దీన్



వంటి కవులు, రచయితలు తమ రచనలతో ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని చెప్పారు. వారి స్ఫూర్తితో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వారు పోరాటంలో ముందుకు వచ్చారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన కూడా కులమతాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని కవిత అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
18 సెప్టెంబర్ శుక్రవారం 2026

# రూ.5 లక్షల లంచం.. కీసర సీఐ, ఎస్ఐ ఏసీబీకి చిక్కారు,,

## బెయిల్ కోసం రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు..




**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్**
రేషన్ బియ్యం కేసులో నిందితులకు బెయిల్ ఇప్పించేందుకు రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. కీసర చెరువు వద్ద రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కినట్లు తెలిసింది. రేషన్ బియ్యం కేసులో నిందితులను బెయిల్ కోసం సీఐ, ఎస్ఐలు లంచం డిమాండ్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. కొంతకాలంగా నిందితులతో వివిధ పనులు చేయించుకోవడంతో పాటు బిర్యానీలు, కూల్‌డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. కెమికల్ టెస్టులు చేయించకుండా కేసు విషయంలో ముప్పుతిప్పలు పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వేధింపులతో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిసింది. పక్కా ప్రణాళికతో కీసర చెరువు వద్ద లంచం అందజేస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసినట్లు సమాచారం. అధికారులు వస్తున్న విషయాన్ని గమనించిన ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి అక్కడి నుంచి పరుగులు తీసినప్పటికీ ఏసీబీ బృందం పట్టుకున్నట్లు తెలిసింది. గణేష్ నిమజ్జనం బందోబస్తు విధుల్లో ఉన్న సమయంలోనే లంచం తీసుకున్నట్లు ఆరోపణలు రావడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఘటనపై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్

**కౌడిపల్లి, హైదరాబాద్ ఎస్టేట్ సెప్టెంబర్ 17**




మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని భుజరంపేట్ గ్రామంలో గురువారం జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం, గ్రామస్థాయిలో ప్రజలకు అందుతున్న పాలన, అభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యతపై ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామ సమస్యలను ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని కార్యక్రమంలో పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా గ్రామ పంచాయతీ స్థాయిలో నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని, గ్రామంలో ఐక్యతతో ముందుకు సాగుతూ మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కౌడిపల్లి గోపాల్, పంచాయతీ సెక్రటరీ రత్నం, వార్డు సభ్యులు అమృత లక్ష్మయ్య,బక్క ఆంజనేయులు, బర్మె శ్రీనివాస్, వంగపల్లి సురేష్, కొడపాక రాములు, చింతల పెంటయ్య, గట్టుమీద వైష్ణవి అశోక్ నాయికోటి లింగం, కర్నే జగన్మోహన్ రెడ్డి, సంద్రు యాదగిరి, ఆకుల శేఖర్, వంగపల్లి మల్లేశం, సాయిని శ్రీకాంత్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసును ఛేదించిన ఆదిభట్ల పోలీసులు

## "గొడవ నేపథ్యంలో గొంతు బిగించి హత్య.."

## " ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నం.. నిందితుడి అరెస్ట్"

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 17:-**




ఆదిభట్ల: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్యకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 15న ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్ ప్రాంతంలో మహిళ మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో మృతురాలు దాసరి నరసింహమూర్తితో కలిసి నివసిస్తున్నట్లు, ఇద్దరి మధ్య మద్యం సేవించే విషయంలో తరచూ గొడవలు జరిగేవని పోలీసులు గుర్తించారు. సెప్టెంబర్ 13న రాత్రి జరిగిన గొడవలో నిందితుడు మృతురాలి మెడకు నైలాన్ తాడు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. అనంతరం హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఘటనాస్థలంలో ఆధారాలను మార్చే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. మృతురాలి ఫోన్ నుంచి ఆమె భర్తతో పాటు ఇతరులకు తప్పుడు సమాచారం పంపినట్లు వెల్లడించారు.
ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 759/2026, బీఎన్ఎస్ సెక్షన్ 103(1) కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా సెప్టెంబర్ 17న ఉదయం 11 గంటలకు నాదర్‌గుల్‌లో నిందితుడు దాసరి నరసింహమూర్తి, తండ్రి సోమి నాయుడు, వయస్సు 35 సంవత్సరాలును ఎస్‌హెచ్‌ఓ ఎస్. రమేష్ తన సిబ్బందితో కలిసి అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తులో డి. వెంకటేష్, ఎన్. నిఖిల్ రాజ్ ఎస్ఐలు, క్రైమ్ సిబ్బంది పీ. ఎల్లయ్య, సంతోష్ కుమార్, ఎం.డి. సంతోష్, శివచంద్ర, సందీప్, టీ. ఉపేందర్ రెడ్డి ఈశ్వర్ పాల్గొన్నారు. వారి పనితీరును శంషాబాద్ డీసీపీ అభినందించారు. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

# ప్రజా పాలన దినోత్సవానికి ఘన నివాళి..

## " తెలంగాణ గౌరవాన్ని చాటిన వేడుకలు"

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 17:-**








కొంగరకలాన్: రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వేదికగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రి, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి.. అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలను కలుసుకుని ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శేఖర్‌రెడ్డి, సిరిపురం యాదగిరి, కాకి కుమార్, దినేష్ చంద్ర అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్‌బాబు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్‌సింగ్, శంషాబాద్ డీసీపీ బి. రాజేశ్, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, కలెక్టరేట్ ఏఓ సునీల్‌తో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం సందర్భంగా మాసబ్ చెరువులో పటిష్ఠ భద్రత

## "ఇంజాపూర్ మాసబ్ చెరువులో పటిష్ఠ భద్రత"

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 17:-**



ఇంజాపూర్: వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు. ఇంజాపూర్‌లోని మాసబ్ చెరువును శంషాబాద్ డీసీపీ బి. రాజేష్ సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, వినాయక విగ్రహాల ఊరేగింపులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీసీపీ తెలిపారు. నిమజ్జన ప్రాంతంతో పాటు చెరువు పరిసరాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. చెరువు పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన డీసీపీ.. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా పూర్తయ్యేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. భక్తులు, ప్రజలు పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని డీసీపీ బి. రాజేష్ కోరారు.
ఈ కార్యక్రమంలో ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్ కుమార్, ఆదిభట్ల ఎస్‌హెచ్‌ఓ ఎస్. రమేష్, ఈశ్వర్ పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్యాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

చిట్యాల, సెప్టెంబర్ 17: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో ఉండటంతో తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించలేదన్నారు. నిజాం పాలనలో రజాకార్ల అరాచకాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో 1948 సెప్టెంబర్ 13న 'ఆపరేషన్ పోలో' ప్రారంభమై, సెప్టెంబర్ 17న నిజాం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన ఈ చారిత్రాత్మక రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి, జిల్లా స్పోక్స్‌పర్సన్ దొడ్డి కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, టౌన్ అధ్యక్షుడు గంగాధర రవీందర్, మాజీ సర్పంచులు చిలుకల రాయకొమురు, కొక్కుల సదానందం, మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత, తిరుపతి, కట్కూరి పద్మ నరేందర్, జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేగూరి సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల హైస్కూల్‌లో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ




**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**
చిట్యాల: చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ మలోత్ వల్యా నాయక్, ఎంపీడీవో జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, డీపీఎం చౌహాన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాజు‌ రా ద్వారా యూనిఫాంలు అందించిన తెలంగాణ ప్రభుత్వానికి, రాజు‌ రా జజూా దివ్య దేవరాజన్‌కు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 1,210 జతల యూనిఫాంలను ఎంఈఓ రఘుపతికి అందజేశారు.
కార్యక్రమంలో మండల చైర్మన్ కోటేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎండీ దర్గా, కార్యదర్శి నిర్మల, కోశాధికారి లత, ఉమ, జజ సాంబశివుడు, అకౌంటెంట్ సరస్వతి, టైలర్లు, CRPలు సుమలత, సమత తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
18 సెప్టెంబర్ శుక్రవారం 2026

# ప్రీ ప్రైమరీ పోస్టులకు మెరిట్‌కే ప్రాధాన్యత

## : డీఈవో లలిత



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

చిట్యాల వీరారా ప్రీ ప్రైమరీ పోస్టులపై డీఈవో స్పష్టీకరణ చిట్యాల మండల కేంద్రంలోని వీరారా ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో ఎంపిక ప్రక్రియపై భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) లలిత స్పష్టత ఇచ్చారు. ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, అభ్యర్థుల విద్యార్హతలు, సంబంధిత సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. మెరిట్ ఆధారంగా ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులకు, అందుకు సంబంధించిన అర్హతా ధ్రువపత్రాలు కలిగి ఉన్న వారికి ఎంపికలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని డీఈవో లలిత పేర్కొన్నారు. పోస్టుల భర్తీలో ఎలాంటి ఇతర అంశాలకు తావు లేకుండా దరఖాస్తుల్లో పేర్కొన్న అర్హతలు, సర్టిఫికెట్ల పరిశీలన, మెరిట్ ఆధారంగానే ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. దీంతో ప్రీ ప్రైమరీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో అర్హత, మెరిట్ కలిగిన వారికే ప్రాధాన్యత లభించనుంది.

# వక్తృత్వంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

## - హిందీ వారోత్సవాల్లో వక్తృత్వ పోటీలు..

## - నైపుణ్యం, సృజనాత్మకతకు పదును




**బిచ్కుంద, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి, బిచ్కుందలో హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న హిందీ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వక్తృత్వ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా హిందీ విభాగాధిపతి డాక్టర్ జి. రమేష్‌బాబు మాట్లాడుతూ వక్తృత్వ పోటీలు విద్యార్థుల్లో నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు వేదికపై మాట్లాడే భయాన్ని తొలగించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీలకు న్యాయనిర్ణేతగా డాక్టర్ కొడగంటి అశోక్ వ్యవహరించారు.


# వక్తృత్వంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

## - హిందీ వారోత్సవాల్లో వక్తృత్వ పోటీలు..

## - నైపుణ్యం, సృజనాత్మకతకు పదును

**బిచ్కుంద, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**





ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి, బిచ్కుందలో హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న హిందీ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వక్తృత్వ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా హిందీ విభాగాధిపతి డాక్టర్ జి. రమేష్‌బాబు మాట్లాడుతూ వక్తృత్వ పోటీలు విద్యార్థుల్లో నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు వేదికపై మాట్లాడే భయాన్ని తొలగించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీలకు న్యాయనిర్ణేతగా డాక్టర్ కొడగంటి అశోక్ వ్యవహరించారు.

# పెద్దాపూర్ పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ

## - ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కార్యక్రమం..

## - పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**



హైదరాబాద్ రాష్ట్రం విలీన దినోత్సవం (ప్రజాపాలన దినోత్సవం) సందర్భంగా పెద్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి.. వ్యక్తిగత విమర్శలు వీడాలి

## "సీఎం రేవంత్ రెడ్డికి సబితా ఇంద్రారెడ్డి సూచన"

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 17:-**

మహేశ్వరం: ప్రజా సమస్యల పరిష్కారమే అసెంబ్లీ ప్రధాన లక్ష్యం కావాలని, వ్యక్తిగత విమర్శలకు వేదికగా మార్చకూడదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం కంటే రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. ముఖ్యంగా 22ఏ భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేల విషయంలో జరిగిన అవమానకర ఘటనలపై కూడా ముఖ్యమంత్రి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల భూములకు నష్టం కలగకుండా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తిమ్మాపూర్ భూదాన్ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన రైతుబంధు, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను కూడా ఆమె ప్రస్తావించారు. ముఖ్యమంత్రి హోదాకు తగిన విధంగా వ్యవహరిస్తూ వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున



తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి తెలిపారు.

# సాంస్కృతిక శాఖలో 1,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

## సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర కేబినెట్ కమిటీ నాయకులతో చర్చలు జరపాలి

## అసెంబ్లీలో చర్చ జరిపి జీవో విడుదల చేయాలి

## నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలి ఉపాధి కల్పించాలి

## తెలంగాణ ఉద్యమ రచయిత శ్రీపతి రాము పేర్కొన్నారు



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారులు కీలక పాత్ర పోషించారని, తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి ఉద్యమానికి ఊపిరి పోశారని తెలంగాణ ఉద్యమ రచయిత శ్రీపతి రాము అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కళాకారుల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాంస్కృతిక శాఖలో ఖాళీగా ఉన్న సుమారు 1,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు తగిన గుర్తింపు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, కళాకారుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కోరారు. కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కళాకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా కళాకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలంగాణ ఉద్యమ రచయిత శ్రీపతి రాము హెచ్చరించారు.

# చిట్యాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**



చిట్యాల, సెప్టెంబర్ 17: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో ఉండటంతో తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించలేదన్నారు. నిజాం పాలనలో రజాకార్ల అరాచకాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో 1948 సెప్టెంబర్ 13న 'ఆపరేషన్ పోలో' ప్రారంభమై, సెప్టెంబర్ 17న నిజాం లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన ఈ చారిత్రాత్మక రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి, జిల్లా స్పోక్స్‌పర్సన్ దొడ్డి కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, టౌన్ అధ్యక్షుడు గంగాధర రవీందర్, మాజీ సర్పంచులు చిలుకల రాయకోమురు, కొక్కుల సదానందం, మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత, తిరుపతి, కట్కూరి పద్మ నరేందర్, జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేగూరి సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు



# ప్రజాపాలనతో ప్రజల ఆకాంక్షలకు అండ

## - డీసీసీ భవన్‌లో ప్రజాపాలన దినోత్సవం..

## - జాతీయ పతాకావిష్కరణ చేసిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ డీసీసీ భవన్‌లో గురువారం వేడుకలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు, లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో'తో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు. ఈ చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకుండా ప్రజల మధ్య ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ సంక్షేమాన్ని అందించడమే ప్రజాపాలన లక్ష్యమని తెలిపారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజల స్వేచ్ఛా ప్రస్థానానికి గుర్తుగా నిలిచిన రోజని పేర్కొన్నారు. సాయుధ పోరాట యోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వరంగల్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి, అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
18 సెప్టెంబర్ శుక్రవారం 2026

# అంగన్‌వాడీ ప్రీస్కూల్‌కు పిల్లలను తప్పక పంపాలి

## - పోషణ మాసం కార్యక్రమంలో డాక్టర్ మైదం రాజు సూచన..
## - గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ అంగన్‌వాడీ భోజనం తీసుకోవాలి



**గీసుగొండ, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**

గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలో పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మైదం రాజు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీస్కూల్‌కు పిల్లలను తప్పక పంపేలా తల్లులు శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, అభివృద్ధిలో ప్రీస్కూల్ కార్యక్రమాల ప్రాధాన్యాన్ని గుర్తించి పిల్లల భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రానికి హాజరై అక్కడ అందించే భోజనం తీసుకోవాలని సూచించారు. పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దివ్యభారతి, ఉప సర్పంచ్ సురేష్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, జీపీఓ బిక్షపతి, వార్డు సభ్యులు, పశువైద్యాధికారి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాలయ్యపల్లెలో విషాదం.. కుటుంబాలకు ఎమ్మెల్యే అండ

## - నిమజ్జన ప్రమాదంలో గణేష్, సిద్ధార్థ్ మృతి.. - రూ.2 లక్షల చొప్పున ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియా..
## - రూ.5 వేల చొప్పున ఎమ్మెల్యే సాయం



**గీసుకొండ, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన ప్రమాదంలో మృతి చెందిన గీసుకొండ మండలం బాలయ్యపల్లెకు చెందిన రాగిరి గణేష్ (18), నల్ల సిద్ధార్థ్ (17) కుటుంబాలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం అండగా నిలిచారు. విద్యార్థుల భౌతికకాయాలకు నివాళులర్పించిన ఆయన, తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. హైదరాబాద్‌లో చదువుకుంటున్న గణేష్, సిద్ధార్థ్ నిమజ్జనం కోసం వెళ్లిన సమయంలో నీటిలో మునిగి మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురు విద్యార్థులు కూడా ప్రాణాలు కోల్పోవడంతో బాలయ్యపల్లెలో విషాదం నెలకొంది. ఘటన స్థలానికి సంబంధించిన అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ సాయంపై జిల్లా యంత్రాంగంతో చర్చించారు. ప్రభుత్వం తరఫున గణేష్, సిద్ధార్థ్ కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను సంబంధిత రెవెన్యూ అధికారి అందజేశారు. అదేవిధంగా రేవూరి ప్రకాశ్‌రెడ్డి తనవంతుగా రెండు కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, గీసుకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దౌడ్ ప్రవీణ్‌కుమార్, సీనియర్ నాయకుడు దౌడు భరత్ పాల్గొన్నారు.

# సీఎస్సీ కేంద్రాల్లోనూ ఎరువుల బుకింగ్

## - ఆండ్రాయిడ్ ఫోన్ లేని రైతులకు సులువైన అవకాశం..
## - రూ.10 రుసుముతో బుకింగ్ స్లిప్, క్యూఆర్ కోడ్ రసీదు



**గీసుకొండ, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**

ఎరువుల బుకింగ్‌ను రైతులకు మరింత సులభతరం చేసేందుకు గీసుకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సీఎస్సీ (డిజిటల్ సేవా) కేంద్రాల్లోనూ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉందని తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్, మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు తెలిపారు. ఆండ్రాయిడ్ ఫోన్ లేని రైతులు ప్రభుత్వం అనుమతించిన రూ.10 రుసుము చెల్లించి బుకింగ్ చేసుకుని స్లిప్, క్యూఆర్ కోడ్ రసీదు పొందాలని సూచించారు. ఎరువుల విక్రయాలు, పంపిణీలో పారదర్శకత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా యూరియాతో పాటు డీఏపీ, ఎస్ఎస్‌పీ, ఎంఓపీ, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతు భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంట ఆధారంగా అవసరమైన ఎరువుల పరిమాణాన్ని యాప్ నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. గీసుకొండ మండలంలో ఇప్పటివరకు 2,370 మంది రైతులు 293.2 టన్నుల ఎరువులను 6,386 బస్తాలుగా కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో బుకింగ్ సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. డీలర్లు పనివేళల్లో రైతులకు బుకింగ్‌లో సహకరించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి

## - కృష్ణా నాయక్, సిహెచ్ యాదయ్య

**మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య**



**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 17:)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించింది. కార్యక్రమాల్లో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కృష్ణా నాయక్,వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, అధికారులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన యోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. నిజాం సైనిక దళాలైన రజాకార్ల దాడులు, అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధులు, కాంగ్రెస్ నాయకులు, సామాన్య ప్రజలు వివిధ రూపాల్లో పోరాటాలు సాగించారని తెలిపారు. ప్రజల పోరాటాలకు తోడు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు.

తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం వారు చేసిన త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు.

తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ద్వారా పోరాట చరిత్రకు తగిన గౌరవం లభిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజాత, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వర్కల యాదగిరి, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

## - అభిషేకం, పతాకావిష్కరణ, పూజలతో ఆధ్యాత్మిక వేడుకలు..
## - పూర్ణాహుతితో ముగింపు



**గీసుకొండ, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**

గీసుకొండలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉదయం 6 గంటలకు మూలవిరాట్లకు విరాట్ విశ్వకర్మ భగవాన్, గాయత్రీ మాతలకు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు విరాట్ విశ్వకర్మ భగవాన్ పతాకావిష్కరణను తాటికొండ గురుమూర్తి నిర్వహించగా, 9.30 గంటలకు విశ్వకర్మ పూజను తాటికొండ మల్లేశం ఆచార్యులు ప్రారంభించారు. విరాట్ విశ్వకర్మ భగవాన్ సృష్టికర్తగా, ఆయన పురాణ ప్రాశస్త్యాన్ని ఆలయ అర్చకులు బెజ్జంకి బిక్షపతి దైవజ్ఞాచార్యులు వివరించారు. బెజ్జంకి లక్ష్మీకాంత ఆచార్యుల ఆధ్వర్యంలో యజ్ఞాన్ని నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం ఆశీర్వచనం, మంగళహారతి నిర్వహించారు. గీసుకొండ గ్రామస్తులు, విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తాటికొండ గురుమూర్తి, తాటికొండ మల్లేశం, తాటికొండ సత్యనారాయణ, తాటికొండ సురేష్, కర్ణకంటి చంద్రచారి, జాయినోచు కనకాచారి, చిట్టిమల్ల వెంకన్న, తాటికొండ వీరాచారి, కర్ణకంటి యశ్వంత్, వంగాల రాంబాబు దంపతులు, రాజేంద్రచారి దంపతులు, కర్ణకంటి సత్యనారాయణ దంపతులు, బెజ్జంకి బిక్షపతి దైవజ్ఞ దంపతులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక కబ్జా యత్నానికి అడ్డుకట్ట

## - సిమెంట్ స్తంభాలు తొలగించి జేసీబీతో స్థల శుభ్రత..
## - సమాధులు కాపాడుకునేందుకు స్థానికుల ఐక్య పోరాటం



**లస్కర్‌సింగారం, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**

పోచమ్మకుంట స్మశానవాటికను కాపాడుకునేందుకు లస్కర్‌సింగారం స్థానికులు ఐక్యంగా చర్యలు చేపట్టారు. స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించేందుకు కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. మూడు, నాలుగు రోజుల క్రితం సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో గురువారం స్థానికులు సిమెంట్ స్తంభాలను తొలగించి, జేసీబీతో స్మశానవాటిక పరిసరాలను శుభ్రం చేశారు. సమాధులు స్పష్టంగా కనిపించేలా స్థలాన్ని చదును చేశారు. స్మశానవాటిక స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జాకు గురికాకుండా కాపాడుకుంటామని స్థానికులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువత, రాజకీయ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. స్మశానవాటిక పరిరక్షణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టెంబర్ 17 విద్రోహ దినమే

## - చరిత్రను వక్రీకరించి విమోచన దినంగా ప్రచారం చేస్తున్నారు..
## - పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు బత్తుల రాజు



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 హైదరాబాద్ ఎస్టేట్:**

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా కాకుండా తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయానికి గుర్తుగా విద్రోహ దినంగా పాటిస్తున్నామని పీడీఎస్‌యూ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బత్తుల రాజు అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటించారు. ఈ సందర్భంగా బత్తుల రాజు మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన సాయుధ పోరాటం భూమి, హక్కుల కోసం జరిగిన ప్రజా పోరాటమని పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలోకి ప్రవేశించి, సెప్టెంబర్ 17న నిజాం లొంగిపోయిన అనంతరం కూడా సాయుధ పోరాటాన్ని అణచివేసేందుకు సైనిక పాలన కొనసాగించారని తెలిపారు. ఈ క్రమంలో వేలాది మంది పోరాట యోధులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటాన్ని మతపరమైన పోరాటంగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనని బత్తుల రాజు విమర్శించారు. భూమి, సామాజిక హక్కుల కోసం ప్రజలు సాగించిన పోరాటాన్ని విస్మరించి సెప్టెంబర్ 17ను కేవలం విమోచన దినంగా ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణలో ప్రజాపాలన ప్రారంభమైందన్న వాదనను కూడా ఆయన తప్పుబట్టారు. కార్యక్రమంలో రక్షిత్, రాజేందర్‌కుమార్, పవన్, సాయికృష్ణ, రాజేందర్, ఆదర్శ్, అజయ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ



**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)**

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్ లో జాతీయ పతాకాన్ని ఎస్ఐ వీరన్న ఆవిష్కరించారు
ఈ సందర్భంగా స్థానిక ఎస్ ఐ వీరన్న మాట్లాడుతూ
స్వేచ్ఛ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల గౌరవం, హక్కులు, సంక్షేమాన్ని కాపాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకతతో, సమానత్వంతో కూడిన ప్రజా పాలనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.త్యాగధనుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత ప్రగతిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసాచారి, సాలయ్య, రైటర్ వెంకన్న మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో అండగా..

## సంక్షేమానికి పెద్దపీట

**- గీసుకొండలో 66 కుటుంబాలకు రూ.25.84 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం**

**- నియోజకవర్గంలో 3,533 కుటుంబాలకు రూ.16 కోట్లకు పైగా ఆర్థిక చేయూత**




**గీసుకొండ, సెప్టెంబర్ 17, హైదరాబాద్ ఎస్టేట్:**

ఆపదలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గీసుకొండ మండలంలో 66 మంది లబ్ధిదారులకు రూ.25.84 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పరకాల నియోజకవర్గంలో గత రెండేళ్ల ఎనిమిది నెలల కాలంలో 3,533 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.16 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు. గీసుకొండ పరిధిలోని 15వ డివిజన్‌లో 14 మందికి రూ.6.54 లక్షలు, 16వ డివిజన్‌లో 13 మందికి రూ.5.86 లక్షల ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు. అనారోగ్యం, వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పడుతోందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం అందించే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ, రైతు భరోసా ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీతో రైతులకు తిరిగి రుణాలు పొందే అవకాశం కలిగిందన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు కుటుంబాల్లో కొత్తగా చేరిన సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గౌడ, తాటి తాపీ వర్గాల పెన్షన్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 60 ఏళ్లు దాటిన అర్హులైన గౌడ వర్గీయులకు పెన్షన్లు అందించే ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని, బతుకమ్మ పండుగకు ముందే ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంపై భారీగా అప్పులు పేరుకుపోయాయని విమర్శించారు. అప్పుల చెల్లింపులతో పాటు ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి వస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పలు హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొన్నారు. అంబేద్కర్ కల్పించిన సమాన ఓటు హక్కు ప్రతి పౌరుడికి సమాన రాజకీయ ప్రాధాన్యం కల్పించిందని పేర్కొంటూ, ప్రజలు తమ సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పాల్గొన్న ప్రముఖులు: కార్యక్రమంలో గీసుకొండ తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్, గీసుకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దాడి శివ, కొనాయమాకుల సర్పంచ్ వజ్రా రాజు, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్, పల్లె కాంగ్రెస్ మండల నాయకుడు కూసం రమేష్, కొమ్మాల కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్, కొమ్ము శ్రీకాంత్, గీసుకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్, జిల్లా సీనియర్ నాయకుడు కొండేటి కొమరారెడ్డి, ఎలగొండ ప్రవీణ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కౌడిపల్లి హైదరాబాద్ ఎస్టేట్ సెప్టెంబర్ 17**




మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని పిర్యా తండాలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తండా సర్పంచ్ రవళిక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతులు, పేదలు, మహిళలు, యువత కోసం గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రస్తావించారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమం సందర్భంగా తండాలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవళిక రమేశ్, ఉప సర్పంచ్ కేతవత్ చంద్య, సెక్రటరీ రత్నయ్య వార్డ్ మెంబెర్స్ రమేశ్,రామచందర్, మదన్ , సుమన్, కార్తీక్, సూర్య మరియు తండా వాసులు బుజరంపేట్ సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్, మాజీ ఎంపీటీసీ నాయకోటి లింగం, కర్నె జగన్‌రెడ్డి, సంద్రు యాదగిరి, మంగలి లక్ష్మయ్య, ఆకుల శేఖర్, వంగపల్లి మల్లేశం, సాయిని శ్రీకాంత్, సంద్రు శ్రీశైలం, కొత్తపల్లి ప్రభాకర్, తలారి మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.
వీరితో పాటు పిర్యా తండాకు చెందిన పలువురు గ్రామస్థులు, బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## తుమ్మలూరు గ్రామ విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు జ్యోతి శంకరాచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ పూజ అంగరంగ వైభవంగా జరిగింది

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 17**






రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ పూజా కార్యక్రమం జరిగింది పూజా కార్యక్రమంలో వేములకొండ కలమ్మ కృష్ణ చారి వేములకొండ సరిత బాలా చారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అన్న ప్రసాద దాతలుగా పాలోజు సంధ్య కుమార్, పాలోజు అఖిల మాధవాచారి సన్నాఫ్ రవీంద్ర చారి అన్న ప్రసాదం చేయడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ తుమ్మటి ఆండాలు కృష్ణ యాదవ్ ఉప సర్పంచ్ సంగా రెడ్డి ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి చన్ రెడ్డి మహేందర్ రెడ్డి గోడుకొండ్ల నరసింహ ఐదవ వార్డు సభ్యుడు ఏనుగుల కర్ణాకర్ గోల్కొండ రఘువీర్ రాజమోని నారాయణ రాజమోని మహేందర్
మనుమయ సంఘ సభ్యులు
మాజీ ఉప సర్పంచ్ పులిగిల్ల గోవర్ధన్ చారి ఉపాధ్యక్షుడు అశోక్ చారి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ చారి కోశాధికారి వీరాచారి ప్రచార కార్యదర్శి యాదయ్య చారి మాజీ కోశాధికారి ధనుంజయ చారి మాజీ ప్రచార కార్యదర్శి శివాచారి మాధవాచారి పాలోజు పెద్దరవీందర్ చారి పాలోజు దక్షిణామూర్తి పాలోజు పెద్ద శ్రీనివాస్ చారి పాలోజు చిన్న శ్రీనివాస్ చారి పాలోజి దేవా చారి పాలోజు పాండు చారి పాలోజు నవీన్ ప్రవీణ్ యాదగిరి చారి పాలోజు రాజు చారి పాలోజు జంగాచారి పాలోజు బాలా చారి పాలోజు మహేష్ చారి మాజీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ చారి మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు

# ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని 33 గ్రామాలను విలీనం చేయాలి

**- జే ఏ సీ ఆధ్వర్యంలో కమిషనర్ శశాంక్‌కు వినతి**

**భారీగా తరలివచ్చిన 33 గ్రామాల ప్రజలు..డప్పు కళాకారుల నృత్యాలు**

**స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు**

**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణచారిసెప్టెంబర్ 17:)**





ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలో మహేశ్వరం మండల పరిధిలోని మొత్తం 33 గ్రామాలను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.జే ఏ సీ ఆధ్వర్యంలో మహేశ్వరం బీరప్ప టెంపుల్ నుండి భారీ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ కు పూలమాలలు వేసి అక్కడినుంచి ఎఫ్సిడిఏ కమిషనర్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి వచ్చారు. 33 గ్రామాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శశాంక్ కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకాగా, డప్పు కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోతతో కళాకారులు నృత్యాలు చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డికి వ్యతిరేకంగా కొందరు నినాదాలు చేశారు.
గో బ్యాక్ సబితా.. అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహేశ్వరం మండలంలోని 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకురావాలనే డిమాండ్‌పై తమ నిరసనను వ్యక్తం చేశారు.33 గ్రామాలను ఒకే అభివృద్ధి పరిధిలోకి తీసుకురావాలి
మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలో భాగం చేయాలని కేఎల్ఆర్ కోరారు. గ్రామాలను విడదీయకుండా సమగ్రంగా అభివృద్ధి చేయాలని, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ప్రజా రవాణా, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఫ్యూచర్ సిటీ అభివృద్ధి వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా ప్రయోజనాలు అందేలా ప్రణాళిక రూపొందించాలని, స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.
కార్యక్రమంలో జేఏసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, 33 గ్రామాలకు చెందిన ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 17:)**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మహేశ్వరంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షులు యాదిష్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.

ఈ సందర్భంగా యాదిష్ మాట్లాడుతూ
తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. దేశ సమైక్యత కోసం విశేష కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలు, త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, జాతీయ సమైక్యత దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. అదే స్ఫూర్తితో అభివృద్ధి చెందిన, సమైక్యమైన తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షులు యాదిష్ , రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్ , రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి కుండే వెంకటేష్ , గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పాండు నాయక్ , రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు పంత్తు నాయక్, మాజీ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ , జిల్లా నాయకులు హన్మంత్ నాయక్ , హన్మాత్ నాయక్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, మండల మీడియా కన్వీనర్ మోతే యాదయ్య, మండల ఉపాధ్యకుడు, రూప్సింగ్ నాయక్, మండల కార్యదర్శి పోల్కం మహేందర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎర్ర పాండు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోల్లూరు మాధవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రఘువీర్, మండల అధికార ప్రతినిధి గుత్తి రాజు,సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య , అండాలు కృష్ణ యాదవ్, రావినాయక్ ,మాజీ సర్పంచ్ కాసుల సురేష్ , రఘుపతి గౌడ్, మరియు ఎంపీటీసీలు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోదీ 76వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

**( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 17:)**

ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోదీ 76వ జన్మదినోత్సవం సందర్భంగా మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరీ స్వామి దేవాలయం (శివగంగా) ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.
దేశ ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం మోదీ చేస్తున్న సేవలను స్మరించుకుంటూ, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి కలగాలని ఆకాంక్షిస్తూ 76 దీపాలతో ఆశీస్సుల దీపాన్ని వెలిగించడం జరిగింది.అనంతరం మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షులు యాదిష్ , రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్ , రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి కుండే వెంకటేష్ , గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పాండు నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు పంత్తు నాయక్, మాజీ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ , జిల్లా నాయకులు హన్మంత్ నాయక్ , హన్మాత్ నాయక్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, మండల మీడియా కన్వీనర్ మోతే యాదయ్య, మండల ఉపాధ్యకుడు, రూప్సింగ్ నాయక్, మండల కార్యదర్శి పోల్కం మహేందర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎర్ర పాండు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోల్లూరు మాధవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రఘువీర్, మండల అధికార ప్రతినిధి గుత్తి రాజు, సర్పంచ్ బుగ్గని యాదమ్మ యాదయ్య , అండాలు కృష్ణ యాదవ్, రావినాయక్,మాజీ సర్పంచ్ కాసుల సురేష్ , రఘుపతి గౌడ్, మరియు ఎంపీటీసీలు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గణేశ్ నిమజ్జనాలు: డీజే వాహనాలను అడ్డుకోవద్దన్న మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి డీజే వాహనాల అనుమతులపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉత్సవాల సందర్భంగా డీజే వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేయాలని ఆయన హోంమంత్రి అనిత, డీజీపీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని లోకేశ్ తెలిపారు. ప్రజల నుంచి ఈ విషయంపై తనకు అనేక సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకునే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డీజే వాహనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా క్లియరెన్సులు ఇవ్వాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఒక్క డీజే వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేయకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగను జరుపుకునే వాతావరణం కల్పించాలని ఆయన పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు.



# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా సూర్యాపేట బిజెపి కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్

**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)**



భారతదేశ కీర్తిపతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిపిన మన యుగపురుషుడు, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో అత్యంత వైభవంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు , వల్ల పు అశోక్ సమక్షంలో, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల మధ్య ప్రధాని మోడీ జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, మోడీ ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వల్లపు అశోక్ మాట్లాడుతూ, దేశ సంక్షేమమే శ్వాసగా, దేశ రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న నిరుపమాన నాయకుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు. మోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతి, అమలు చేసిన సంక్షేమ పథకాలు భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గవని ప్రశంసించారు.

పేదల పెన్నిధి – సంక్షేమ విప్లవం:
ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన ప్రతి పథకం సమాజంలో చిట్టచివరి పేదవాడికి లబ్ధి చేకూర్చేలా ఉందని సంకినేని కొనియాడారు. 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' ద్వారా కోట్లాది మంది పేదలకు పక్కా ఇళ్లు, 'ఆయుష్మాన్ భారత్' ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్యం, 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' కింద నిరుపేదలకు ఉచిత రేషన్ అందిస్తూ కేంద్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగూరి రమేష్, వడ్డాణం యతి రాజారావు మరియు మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రావిరాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

### దేశభక్తితో హోరెత్తిన రావిరాల గ్రామం

### సర్దార్ పటేల్ సంఘం అధ్యక్షుడు, యువ నాయకుడు పులియోజు వెంకటాచారి

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 17,**



తెలంగాణ చరిత్రలో మరపురాని రోజైన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని రావిరాల గ్రామంలో వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి శోభితంగా జరిగాయి. సర్దార్ పటేల్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు సంఘం అధ్యక్షుడు, యువ నాయకుడు పులియోజు వెంకటాచారి అధ్యక్షత వహించారు.ముందుగా పులియోజు వెంకటాచారి జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పులియోజు వెంకటాచారి గారు మాట్లాడుతూ"1948 సెప్టెంబర్ 17న నిజాం రజాకార్ల నిరంకుశ, నియంత పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించింది. సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి చొరవతో, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం అయ్యింది. ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం. వారి త్యాగాలను స్మరించుకోవడం, యువతలో జాతీయ భావాన్ని, దేశభక్తిని నింపడం మనందరి బాధ్యత. దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్, బోద యాదగిరి రెడ్డి, రాగనమోని మహిందర్‌లి, బీజేపీ జిల్లా నాయకులు తలారి శ్రీనివాస్, లింగం నరసింహ తో పాటు సంఘం సభ్యులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







